నాలుగు నెలల్లో రూ. లక్ష కోట్లు!

సమీకరణకు ఆర్థికశాఖకు ప్రభుత్వ ఆదేశం

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం చివరి నాలుగు నెలల్లో అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు కోసం కనీసం లక్ష కోట్ల రూపాయలు అవసరమవుతాయని రాష్ట్ర ప్రభుత్వం అంచనా వేసింది. ఈ మొత్తాన్ని ఎలాగైనా సమీకరించాలని ఆర్థికశాఖను ఆదేశం చింది. దీంతో ఈ మేరకు ఉన్న అవకాశాలపై ఆర్థిక శాఖకు చెందిన ఉన్నతాధికారులు కసరత్తు చేస్తు న్నారు. విశ్వసనీయ సమాచారం ప్రకారం కొద్ది రోజుల క్రితం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నిర్వహించిన ఉన్నత స్థాయి సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. సాధారణ ఎన్నికలు సమీపిస్తుండటంతో పథకాల అమలులో ఏ మాత్రం నిర్లక్ష్యం ఉండకూడదని ఈ సమావేశంలో సిఎం ఆదేశించినట్లు తెలిసింది. దీంతో ఆర్థికశాఖ ఉన్నతాధికారులతో పాటు, ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరిస్తున్న మరికొందరు కూడా నిధుల సమీకరణపై దృష్టి సారించినట్లు తెలిసింది. లక్ష కోట్ల రూపాయలకన్నా మరికొంత ఎక్కువ మొత్తమే అవసరమౌతుందన్న అభిప్రాయాన్ని వీరు వ్యక్తంచేస్తున్నట్లు సమాచారం. కొన్ని పథకాలు ఇప్పటివరకు పూర్తిస్థాయిలో అమలు కాలేదని, మరికొన్ని పథకాల్లో రకరకాల పేర్లతో లబ్ధిదారులను కుదించారని, అటువంటి లోపాలన్నింటిని తక్షణమే దిద్దుకోవాలని వివిధ ప్రభుత్వ శాఖలకు కూడా ఆదేశాలు వెళ్లినట్లు తెలిసింది.

ముఖ్యంగా సామాజిక ఫించన్లు ఏ కారణంతోనైనా అందడం లేదన్న ఫిర్యాదు లబ్ధిదారుల నుండి రాకూడదని ప్రభుత్వం భావిస్తున్న ట్లు సమాచారం. దీంతో వివిధ సంక్షేమ పథకాల లబ్ధిదారుల సంఖ్య కూడా రానున్న నాలుగు నెలల్లో పెరిగే అవకాశం ఉందని భావిస్తున్నారు. దీనిని కూడా దృష్టిలో పెట్టుకుని నిధుల కొరత లేకుండా చూడాలని ఆర్థికశాఖకు సూచించినట్లు తెలిసింది.

ఫిబ్రవరిలో నోటిఫికేషన్...?

ఐదు రాష్ట్రాల ఫలితాలు వెలువడిన తరువాత సాధారణ ఎన్నికలపై కేంద్రం దృష్టి సారించే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు భావిస్తున్నాయి. ఫిబ్రవరి నెలాఖరులోగా ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉందని వీరి అంచనా! దీనిని దృష్టిలో ఉంచుకుని పూర్తిస్థాయిలో పథకాలు అందించాలని ప్రభుత్వం భావిస్తోంది.

అంత ఆదాయం ఎలా!

అక్టోబర్ వరకు పరిశీలిస్తే అనుకున్న ఆదాయం కన్నా తక్కువగానే రికార్డయింది. రాష్ట్ర, కేంద్ర నిధులతో కలిపి 2.60 లక్షల కోట్లు రావాల్సి ఉంటుందని అంచనా వేయగా, తొలి ఏడు నెలలకు లక్ష కోట్లుకన్నా తక్కువగానే వచ్చింది. ఇక మిగిలిన ఐదు నెలల్లో 1.10 లక్షల కోట్లు రావాల్సి ఉంటుందని చెబుతున్నారు. అనుకున్నట్లుగా ఆ మొత్తం ఆదాయం లభించినా కూడా చివరి నెలల్లో ఖర్చులు గణనీయంగా పెరుగుతాయని, అందుకే ఆ నిధులు ఎంతమాత్రం చాలవని ఆర్థికశాఖ అధికారులు అంటున్నారు.

పడకేసిన పారిశుద్ధ్యం

- సిసి రోడ్డుపై ప్రవహిస్తున్న మురుగునీరు
- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు

ప్రజాశక్తి - సంజామల

దేశానికి పట్టుకొమ్మలు గ్రామాలు.. గ్రామాలు అభివృద్ధి చెందాలనే ఆశయంతో స్వచ్ఛభారత్ కార్యక్రమానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు శ్రీకారం చుట్టాయి. ఆచరణలో క్షేత్రస్థాయిలో మాత్రం గ్రామాల్లో పారిశుధ్యం పడకేసింది. సంజమాల మండలంలోని అనేక గ్రామాల్లో వీధులు అపరిశుభ్రంగా మారి దుర్వాసన వెదజల్లుతున్నాయి. సిసి రోడ్లపై నీరు చేరి అపరిశు భ్రంగా మారాయి. సంజామల మండలంలోని రామిరెడ్డి పల్లె, ఎగోని, సంజామల, లింగందిన్నె, ఆలవకొండ తదితర గ్రామాలలో పరిశుభ్రత లోపించింది. సిసి రోడ్లకు ఇరువైపులా డ్రెయినేజీ కాల్వలు లేకపోవడంతో మురుగునీరు ఎక్కడికక్కడే నిలిచిపోతుంది. మురుగునీటిలో దోమలు వృద్ధి చెంది ప్రజలపై దాడి చేస్తుండడంతో అనారోగ్యం పాలవుతున్నారు. సిమెంట్ రోడ్లు ఉన్నా సైడ్ కాలవలు లేకపోవడంతో ప్రజలు రోడ్డుపై నిలిచిన మురుగునీటిలోనే నడుచుకుంటూ వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది. మురుగునీటిలో చిన్న పిల్లలు, వృద్ధులు జారీ కింద పడిన సంఘటన ఉన్నాయని ఆయా గ్రామాల ప్రజలు చెబుతున్నారు. మరికొన్ని గ్రామాలలో డ్రైనేజీ కాలువలు ఉన్నా పూడిక తీయకపోవడంతో చెత్తాచెదారంతో నిండిపోయి నీరు రోడ్లపైనే పారుతుంది. సంజామలలోని గొల్ల వీధిలో, యగ్గోని గ్రామం ప్రధాన రహదారిలో, రామిరెడ్డి పల్లె గ్రామంలోని ప్రధాన రహదారిలో మురుగునీరు పారుతోంది. ప్రజలు నడవడానికి కూడా వీలు లేకుండా ఉండడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వాహనాలపై వెళ్లాలన్నా ప్రజలు భయపడుతున్న పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సిసి రోడ్లకు ఇరువైపులా డ్రెయినేజీ కాల్వలు నిర్మించాలని, డ్రెయినేజీల కాల్వలను శుభ్రం చేయించి మురుగునీటి సమస్యను పరిష్కరించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

విద్యార్థుల అరణ్య రోదన

పట్టించుకోని బెస్టూ యాజమాన్యం
అనుమతుల్లేని భవనంలోనే క్యాంపస్

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

బెస్టూ యూనివర్శిటీ యాజమాన్యం విద్యార్థుల సమస్యను పట్టించుకుంటున్న దాఖలాల్లేవు. అనంతపురం నగరంలోనే క్యాంపస్ ఉంటుందని చెప్పి అడ్మిషన్లు చేసుకున్నాక..మకాంను తిరిగి గోరంట్ల మండలం గౌనివారిపల్లి గ్రామానికి తరలిం చే ప్రయత్నంలో వెనుకడుగు వేసిన దాఖలాల్లేవు. విద్యార్థులు వారం రోజులుగా నిరసనలు చేపట్టినా జిల్లా కలెక్టరు దృష్టికి తమ సమస్యను తీసుకెళ్లినా ఫలితం కనిపించడం లేదు. ఎందుకంటే ప్రయివేటు యూనివర్శిటీ లపై స్థానికంగా ఎవరి అజమాయిషీ ఉండే అవకాశం లేదు. కేంద్ర ప్రభుత్వ స్థాయిలోనే జరగాల్సి ఉంది. దీంతో యజమాన్యం ఇష్టమెచ్చినట్టుగా వ్యవహరి స్తోంది. దీంతో విద్యార్థుల భవితవ్యం అగమ్య గోచరంగా మారింది.

విద్యార్థులతో ఒక మాట... యుజిసి వద్ద మరో మాట

విద్యార్థులకేమో అనంతపురం జిల్లా కేంద్ర పరిధిలోని అక్కంపల్లి వద్దనున్న ఒక ప్రయివేటు ఇంజనీరింగు కళాశాల భవనాన్ని క్యాంపస్‌గా చూపించింది. అయితే యుజిసి పరిశీలనకు వచ్చినప్పుడు మాత్రం గోరంట్లలోని గౌనివారిపల్లిలో చూపించింది. 2022 జులై నెలలో యుజిసి కమిటీ యూనివర్శిటీని తనిఖీ చేసి అంతా భేష్‌గా ఉందని కితాబునిచ్చింది. తాము సంతృప్తిగానున్నట్టు కమిటీ ముందు విద్యార్థులు చేప్పే విధంగా ఏర్పాట్లు చేశారు. అయితే వాస్తవ పరిస్థితి మాత్రం అందుకు భిన్నంగా ఉంది. విద్యార్థులు గౌనివారిపల్లిలో ఎటువంటి సౌకర్యాలు లేవని ఇబ్బందులు పడుతున్నారు. ఇదే విషయాన్ని విద్యార్థులు చెబుతున్నారు.

అనుమతుల్లేని భవనంలో క్యాంపస్

అనంతపురం నగరంలో ఇప్పుడు నడుస్తున్న క్యాంపస్ ఒక ప్రయివేటు ఇంజనీరింగు కళాశాలకు సంబంధించినది. ఇంటెల్ ఇంజనీరింగు కళాశాల భవనముంది. ఇప్పటికీ అదే కళాశాల పేరుతోనే భవనముంది. ఒకవేళ ఈ భవనం మరో కార్యకలాపాలకు వినియోగించాలంటే ఇంటెల్ యాజమాన్యం అనంతపురం జెఎన్‌టియుకు క్లోజర్ నోటీసును అందజేయాల్సి ఉంటుంది. ఇక తాము ఈ భవనంలో కళాశాల నిర్వహించడం లేదని తెలియజేయాల్సి ఉంటుంది. కాని ఇప్పటికీ ఆ యాజమాన్యం జెఎన్‌టియుకు అటువంటి సమాచారమేదీ ఇవ్వలేదు. అటువంటి భవనంలోనే ఇప్పుడే బెస్టు యూనివర్శిటీ క్యాంపస్ ఏ రకంగా నిర్వహిస్తోందన్నది ప్రశ్నార్థకంగా మారింది. దీనికి ప్రభుత్వం వైపు నుంచి ఎటువంటి అనుమతులు ఉన్నాయన్నది కూడా ప్రశ్నార్థకంగా మారింది.

రెక్కల కష్టం బుగ్గిపాలు

- పెద్ద బొడ్డపాడులో అగ్ని ప్రమాదం
- ఎకరా వరి, 25 ఎకరాల్లో వరిగడ్డి దగ్ధం

ప్రజాశక్తి - వజ్రపుకొత్తూరు

ఆరుగాలం కష్టించి పండించిన పంట ఫలసాయం ఒక్క క్షణంలోనే అగ్నికి ఆహుతైంది. సకాలంలో వర్షాల్లేక ఇంజిన్లు పెట్టి సాగు చేసినా ఫలసాయం పొందే సమయంలో సంభవించిన అగ్ని ప్రమాదం అన్నదాతలను తేరుకోలేకుండా చేస్తుంది. పండించిన పంట, పశువుల మేత కోసం ఉంచిన గడ్డి కళ్లెదుటే అగ్నికి ఆహుతి కావడంతో ఆ రైతులు కన్నీరుమున్నీరవుతున్నారు. మండలంలోని పెద్దబొడ్డపాడులో అగ్ని ప్రమాదంలో ఎకరా మేర పొలాల్లోని వరి చేను, ఓవులు, 25 ఎకరాల్లో వరి గడ్డి దగ్ధమైంది. గ్రామానికి చెందిన జీలుగు చెరువులో ఉపాధి పనులు చేపడుతున్నారు. చెరువులోని ముళ్లపొదలు, పిచ్చి మొక్కలు తీసి పోగుగా వేసి వాటికి మంట పెట్టారు. గాలికి నిప్పురవ్వలు పరిస రాల్లోని పంట పొలాల్లోని కోసిన గడ్డిపై పడడంతో మంటలు వ్యాపించాయి. దీంతో పొలాల్లో ఉన్న రైతులు పరుగులు తీశారు. ఈ ప్రమాదంలో దుంపల గంగారాం, కొండల బలుసుకు చెందిన ఎకరా వరి చేను కాలిపోయాయి. బమ్మిడి భాస్కరరావు, దుంపల ముఖలింగం, తమ్మినాన తాతయ్య, తమ్మినాన రంగారావు, దుంపల రామయ్య, ఉప్పాడ సింహాచలం, ఉప్పాడ ధర్మారావు, దుంపల ప్రకాశరావు, జగదీష్ తదితర రైతులకు చెందిన సుమారు 25 ఎకరాల్లో వరి గడ్డి బూడిదైంది. కాశీబుగ్గ అగ్నిమాపక కేంద్రానికి స్థానికులు సమాచారం ఇవ్వడంతో సిబ్బంది చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. మంటల్లో బమ్మిడి భాస్కరరావుకు చెందిన ఆయిల్ ఇంజిన్ సెక్షన్ పైప్ కాలి బూడిదైంది. వంశధార నీరు శివారు భూములకు రాకపోయినా బెండిగెడ్డలో ఆయిల్ ఇంజిన్లకు పైపులు అమర్చి రైతులు పంటకు నీటితడులు అందించారు. బెండిగెడ్డలోని సముద్రపు పోటు ఉప్పునీరు పెడితే పొలం సారం దెబ్బతింటుందని వ్యవసాయా ధికారులు హెచ్చరించినా, కళ్లెదురుగా పంటను వదిలేయలేక సాగుచేశారు. ఇన్ని కష్టాలు పడి చివరికి ఫలసాయం చేతికందివచ్చిన సమయంలో అగ్నికి ఆహుతి కావడంతో బాధిత రైతులు రోదిస్తున్నారు. సుమారు రూ.మూడు లక్షల వరకు నష్టం సంభవించి ఉంటుందని అంచనా వేస్తున్నారు. అగ్ని ప్రమాదంలో నష్టపోయిన బాధిత రైతులను ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

నిలకడగా నిరుద్యోగం

- సరైన ఉద్యోగాలు కల్పించలేక పోతున్న ఆర్థిక వ్యవస్థ
- స్వయం ఉపాధిని వెతుక్కుంటున్న యువత

న్యూఢిల్లీ : దేశంలో నిరుద్యోగం ఏ మాత్రం తగ్గడం లేదు. ఈ సమస్యను పరిష్కరించేందుకు పలు పథకాలు, కార్యక్రమాలు అమలు చేస్తున్నామని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఎంతగా గొప్పలు చెప్పుకుంటున్నప్పటికీ ఆశించిన పురోగతి కన్పించడం లేదు. ఈ త్రైమాసికంలో 6.6%గా నమోదైన నిరుద్యోగ రేటు కార్మిక మార్కెట్లలో క్షీణతను ప్రతిబింబిస్తోంది. పట్టణ ఆర్థిక వ్యవస్థ యువతకు అవసరమైన ఉద్యోగాలు కల్పించలేక పోతోందని చెప్పడానికి ఈ క్షీణత నిదర్శనం.

పీఎల్ఎఫ్ఎస్ ఏం చెప్పింది?

జాతీయ శాంపిల్ సర్వే కార్యాలయం (ఎన్ఎస్ఎస్ఓ) నిర్వహించిన పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే (పీఎల్ఎఫ్ఎస్) వివరాలను కేంద్ర కార్మిక మంత్రిత్వ శాఖ బుధవారం విడుదల చచేసింది. దీని ప్రకారం 2021-22 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసిక (ఏప్రిల్-జూన్) కాలంలో...అంటే కోవిడ్ సమయంలో పట్టణ ప్రాంతాల్లో నిరుద్యోగ రేటు అధికంగా 12.6%గా నమోదైంది. కాగా ఈ ఏడాది జూలై-సెప్టెంబర్ మధ్య కాలంలో పురుషులలో నిరుద్యోగ రేటు స్వల్పంగా పెరిగి 6%నికి చేరింది. అంతకుముందు త్రైమాసిక కాలంలో అది 5.9%గా నమోదైంది. మహిళలలో నిరుద్యోగ రేటు 9.1% నుండి 8.6%కి తగ్గింది. యువతలో (15-29 సంవత్సరాల మధ్య వయస్కులు) నిరుద్యోగ రేటు 17.6% నుండి 17.3%కి తగ్గింది. కార్మికుల భాగస్వామ్య రేటు (ఎల్ఎఫ్‌పీఆర్-పట్టణ ప్రాంతాల్లో పని చేస్తున్న వారు, పని కోసం ఎదురు చూస్తున్న వారు) 48.8% నుండి 49.3%కి పెరిగింది. పురుషులతో పాటు మహిళలు కూడా పని చేసేందుకు ఆసక్తి చూపారు. అయితే ఇక్కడ గమనించాల్సిన విషయమేమంటే ఈ ఉత్సాహం వారికి మంచి ఉద్యోగాలు కల్పించలేకపోయింది. వేతనాలు అందుకునే ఉద్యోగాలు చేస్తున్న పురుషుల వాటా 47.8% నుండి 47%కి, మహిళల వాటా 54% నుండి 52.8%కి తగ్గిపోయింది. ఉద్యోగాలు లభించని చాలా మంది స్వయం ఉపాధి కోసం దారులు వెతుక్కున్నారు. కుటుంబం నిర్వహించే వ్యాపార కార్యకలాపాలలో ఎలాంటి వేతనం తీసుకోకుండా పనిచేస్తున్న వారు కూడా ఇందులో ఉన్నారు. మరో ఆసక్తికరమైన విషయమేమంటే మహిళల్లో దినసరి కార్మికుల సంఖ్య ఈ ఏడాది తొలి త్రైమాసికంలో 6.8% ఉండగా అది రెండో త్రైమాసికంలో 6.9%కి పెరిగింది.

వ్యవసాయమే ఆధారమైంది

రెండో త్రైమాసిక కాలంలో ఉపాధి అవకా శాలు పెరిగాయని, నిరుద్యోగం తగ్గిందని గొప్ప లు చెప్పుకోవడంలో అర్థమే లేదు. ఎందుకంటే వ్యవసాయ రంగంలోనే ఎక్కువ మందికి ఉపాధి అవకాశాలు లభించాయి. తొలి త్రైమాసికంలో ఈ రంగంలో 5.4% మంది ఉపాధి పొందగా రెండో త్రైమాసికంలో ఆ సంఖ్య 6.1%కి పెరిగింది. అదే సమయంలో సెకండరీ రంగంలో ఉద్యోగుల వాటా 33.1% నుండి 32.4%కి తగ్గిపోయింది. రెండో త్రైమాసిక కాలంలో దేశంలో ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడంతో వ్యవసాయ పనులు ముమ్మరమ య్యాయి. ఫలితంగా ఆ రంగంలో చాలా మందికి ఉపాధి లభించింది.

తగ్గిన ఈపీఎఫ్ చందాదారులు

ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ (ఈపీఎఫ్ఓ) గత వారం విడుదల చేసిన వివరాల ప్రకారం వరుసగా రెండో నెలలోనూ ఉద్యోగాల కల్పన తగ్గిపోయింది. సెప్టెంబర్‌లో ఇది ఆరు నెలల కనిష్ట స్థాయికి చేరింది. ఈపీఎఫ్ చందాదారుల సంఖ్య ఆగస్టులో 9,53,092 ఉండగా సెప్టెంబర్‌లో 8,91,583కు తగ్గింది. పదిహేను సంవత్సరాల వయసు పైబడిన వారిలో పట్టణ ప్రాంతాల్లో కార్మికుడు-జనాభా నిష్పత్తి (జనాభాలో ఉద్యోగుల శాతం) గత సంవత్సరం జూలై-సెప్టెంబర్ మధ్య కాలంలో 44.5% ఉండగా ఈ ఏడాది అదే కాలంలో 46%కి పెరిగింది.

విద్యుత్ శాఖలో అక్రమాలు

- మంజూరు ఒకరికి... కనెక్షన్ మరొకరికి
- మామూళ్లు ఎవరిస్తే వారికి కనెక్షన్



ప్రజాశక్తి -కణేకల్లు

కణేకల్లు విద్యుత్ శాఖలో వ్యవసాయ కనెక్షన్ల అక్రమాలు భారీ సంఖ్యలో వెలుగుచూస్తున్నాయి. తవ్వే కొద్దీ అక్రమాలు ఒక్కొక్కటి వెలుగు చూస్తున్నాయి. బాధితులు వందకు పైగా ఉన్నారు. కనెక్షన్ ఒకరికి మంజూరైతే.... మరొకరికి కనెక్షన్ కట్టబెట్టారు. అయితే ఆన్‌లైన్‌లో వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ మంజూరైన వారికే సర్వీసు నెంబర్ కేటాయింపు జరిగి బిల్లులు రావటంతో బాధితులు అవాక్కవుతున్నారు. రైతుల ఫోన్లకు కరెంటు బిల్లుల మేసేజ్‌లు రావటం, బిల్లు కట్టమని ఇఆర్ఓ ఆఫీసు నుండి డిమాండ్ నోటీసులు వస్తుండటంతో రైతులు దిక్కుతోచని స్థితిలో పడ్డారు. 'ఈ బిల్లులేంటీ? మాకెప్పుడు ట్రాన్స్ ఫార్మార్లు ఏర్పాటు చేశారు?' అంటూ రైతులు ఆందోళన చెందుతున్నారు. ఒకరికి మంజూరైన వ్యవసాయ కనెక్షన్‌ను మరొకరికి ఏర్పాటు చేశారు. ఇది సంబందిత కాంట్రాక్టరు, ఆ శాఖ అధికారులు కుమ్మక్కే రైతులకు అన్యాయం చేశారని బాధితులు వాపోతున్నారు.

కణేకల్ మండలంలో 'విద్యుత్ శాఖ లో జరిగిన అక్రమాలపై 'ప్రజాశక్తి' జరిపిన విచారణలో అనేక కొత్త విషయాలు వెలుగు చూశాయి. ఈ ప్రాంతంలో వ్యవసాయ కనెక్షన్ల కోసం భారీగా డిమాండ్ ఉంది. రైతులు బోర్ల కింద వివిధ రకాల పంటలను సాగు చేయడానికి వ్యవసాయ కనెక్షన్ల కోసం ఆత్రుతతో ఎదురు చూడటం పరిపాటి. వ్యవసాయ కనెక్షన్ల కోసం దరఖాస్తు చేసుకున్నా సీనియారిటీలో చాలా వెనుకబడి ఉంటారు. వీరికి కనెక్షన్ మంజూరు కావాలంటే కొంత సమయం పడుతోంది. ఇలా అవసరమున్న రైతుల బలహీనతను కాంట్రాక్టర్, కొందరు స్వార్థపూరిత అధికారులు సొమ్ము చేసుకుంటున్నారు. సీనియారిటీ కంటే ముందుగా కరెంటు కనెక్షన్లు ఇస్తామని చెప్పి వారి నుంచి అందినకాడికి దండుకుంటున్నారన్న ఆరోపణలున్నాయి. అమాయక రైతులను గుర్తించి వారికి మంజూరైన విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు, వైర్లు, షిన్ ఇన్స్యూలేటర్లు, 11కేవీ యాయాంగ్లర్లు, 11కేవీ టాపింగ్ ఛానల్లు, క్లాంప్లు, నట్టు, బోల్టులు, అర్త్ వైర్, డీపీ సామాన్లు, ఎల్దీ పోల్స్, క్రాస్ ఆరమ్స్ తదితర సామాగ్రిని మామ్ముళు ఇచ్చే రైతులకు తరలించి వారి పొలంలో ట్రాన్స్ ఫార్మర్ బిగిస్తారు. ఒక ట్రాన్స్‌ఫార్మర్ కింద మూడు వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఇవ్వాలి. అందులో భాగంగా మండలంలోని పులచెర్ల గ్రామంలో చంద్రశేఖర్ రెడ్డితో పాటు మరో ఇద్దరు రైతులకు (సర్వీసు నంబర్లు 7531325001206, 7531325001207, 7531325001205) విద్యుత్ కనెక్షన్లు మంజూరయ్యాయి. వీరికి ట్రాన్స్‌పార్మర్ ఏర్పాటు చేసి కనెక్షన్ ఇవ్వలేదు. వీరికి బదులుగా అధికారులకు ముడుపులు ఇచ్చిన రైతులకు కనెక్షన్ ఇచ్చారు. అయితే వీరికి బిల్లు మాత్రం వచ్చింది. దీంతో అసలు విషయం బయట పడింది. అదేవిధంగా కలేకుర్తి గ్రామ పరిధిలో ఉన్న తమ పొలానికి బెలుగుప్ప మండలం బూదవర్తి గ్రామానికి చెందిన రైతులు దుర్గన్న, రాజశేఖర్, నాగరాజు, విద్యుత్ కనెక్షన్ కోసం డిడి కట్టి దరఖాస్తు చేసుకున్నారు. వీరికి 7531318000606, 7531318000 607, 7531318000608 సర్వీసు నెంబర్లను ఆన్‌లైన్ ద్వారా కేటాయించారు. అయితే ఈ రైతులకు కాంట్రాక్టర్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయలేదు. కాని వీరికి రూ.324 బిల్లు వచ్చింది. అదే విధంగా పుల్లంపల్లి గ్రామంలో పార్వతి, చిన్నలింగన్న, ఈరన్నలకు వ్యవసాయ కనెక్షన్లు మంజూరైనా వీరికి కూడా కనెక్షన్లు ఇవ్వలేదు. కొంత మందికి కరెంటు స్తంభాలు ఒక్కటే ఇచ్చారు. వీరికి కూడా బిల్లులు వచ్చాయి.

అధిక రుసుం ఇచ్చుకోవాల్సిందే..

రైతుల అవసరాలను అసరగా చేసుకున్న కాంట్రాక్టర్, అధికారులు అక్రమ వసూళ్ల కోసం కొందరు దళారులను ఏర్పాటు చేసుకున్నట్లు సమాచారం. వ్యవసాయ కనెక్షన్ లు ఇవ్వకపోగా బిల్లులు మాత్రం రావడంతో బాధిత రైతులు అధికారులను నిలదీస్తున్నారు. దీంతో వారు రైతులకు సమాధానం చెప్పుకోలేక ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. బాధితులు ప్రతి రోజు కణేకల్లు విద్యుత్ సబ్ స్టేషన్‌కు కాళ్లు అరిగేలా తిరగాల్సిన పరిస్థితి నెలకొంది. కనెక్షన్ ఇవ్వకున్నా ఈ బిల్లులేలా వచ్చాయని కొందరు రైతులు అధికారులను నిలదీస్తున్నారు. మరి కొందరు రైతులు తమకు మంజూరైన కనెక్షన్లను ఇతరకు ఎంతకు అమ్ముకొంటున్నారంటూ వాగ్వివాదానికి దిగుతున్నారు. బాధితులు ఒక్కొక్కరు కార్యాలయానికి వస్తుండటంతో అధికారులు ముఖం చాటేస్తున్నారు.

ADITYA BIRLA CAPITAL రక్షించడం పెట్టుబడి పెట్టడం ఫైనాన్సింగ్ సలహా ఇవ్వడం

ఆదిత్యా బిర్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం : ఇండియన్ రెయాన్ కాంపౌండ్, వెరవల్, గుజరాత్- 362266
శాఖా కార్యాలయం : 39-10-10, 1వ అంతస్తు, దత్తా సాయి వేమూరి టవర్స్, ఎమ్.జి.రోడ్డు, లబ్బీపేట, విజయవాడ-520010

"అనుబంధం IV-A"
(రూల్ 8 (6) నిబంధనను చూడండి)
స్థిరాస్తి అమ్మకం కొరకు విక్రయ నోటీసు

సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క లోని రూల్ 8 (6) నిబంధనతో చదువుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూర్డ్ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం విక్రయ నోటీసు
దిగువ వివరించిన స్థిరత్వం గురించి సాధారణ ప్రజలకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కి నోటీసు ఇవ్వడమేమనగా, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు ఆస్తి తనఖా పెట్టబడిన/ఛార్జ్ చేయబడిన ఆస్తి, మెసెర్స్ ఆదిత్య బిర్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి ద్వారా 20.01.2023న భౌతికంగా స్వాధీనం చేసుకోబడింది, రికవరీ కోసం 03 జనవరి, 2024న "ఎక్కడ ఉందో అలాగే" "ఉన్నట్లే" మరియు "ఏదైనా ఉంది" ప్రాతిపదికన విక్రయించబడుతుంది. రుణగ్రహీతలు/సహ రుణగ్రహీతలు/ హామీదారుల పేర్లు శ్రీ.భోజనపల్లి శ్రీనివాసరావు మరియు శ్రీమతి. బి.హైమపద్మావతి నుండి సెక్యూర్డ్ క్రెడిటార్‌కు రావల్సిన మొత్తం రూ.1,41,42,676/- (ఒక కోటీ నలభై ఒక లక్షల నలభై రెండు వేల ఆరు వందల డెభై ఆరు రూపాయలు మాత్రమే) 21.11.2023 నాటికి రియలైజేషన్ తేది వరకు తదుపరి వడ్డీ మరియు దానిపై ఇతర ఖర్చులు. రిజర్వు ధర మరియు బయానా మొత్తం క్రింది విధంగా ఉన్నాయి :

స్థిరాస్తి వివరణ	రిజర్వు ధర	బయానా మొత్తం (10 శాతం)
గుంటూరు జిల్లా, మంగళగిరి సబ్ రిజిస్ట్రీ, మంగళగిరి వద్ద ప్రస్తుత మూల్యాంకనం నం.1023007226, పాత మూల్యాంకనం నం.4142, డో.నం.3-135, మున్సిపల్ వార్డు నం.3, టి.ఎస్.నం.235 లో ఉన్న ఆస్తి మొత్తం ఆ ముక్క మరియు పార్సిల్ రెసిడెన్షియల్ సైట్ పరిధిలో 124.67 చ.గ.లు. లేదా 104.23 చ.మీ.లు. తో కలిపి అందులో ఆర్‌సిసి రూఫ్డ్ రెసిడెన్షియల్ భవనం, ఉన్న హద్దులు : తూర్పు: ఈ ఆస్తి మరియు యనమదల పెద్దబసవయ్య ఆస్తి మధ్య ఉమ్మడి ఆస్తి గోడ, దక్షిణం: ఈ ఆస్తి మరియు యనమదల పెద్దబసవయ్య ఆస్తి మధ్య ఉమ్మడి ఆస్తి గోడ, పడమర : మున్సిపల్ రోడ్డు, ఉత్తరం : మున్సిపల్ రోడ్డు.	Rs. 1,02,70,600/-	Rs. 10,27,060/-

విక్రయానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్ అందించిన లింక్ వెబ్‌సైట్ అనగా, **https://mortgagefinance.adityabirlacapital.com/Pages/Individual/Properties-for-Auction-under-SARFAESI-Act.aspx** వెబ్ సైట్ **https://sarfaesi.auctiontiger.net** లో కూడా చూడండి.

ప్రదేశం: ఆంధ్రప్రదేశ్ (గుంటూరు) **సం/- అధీకృత అధికారి**
తేది: 30.11.2023 **ఆదిత్య బిర్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**
ఎల్ఎఎన్ : ABFLVJWLAP0000071046 & ABFLVJWLAP0000102922 **(మొబైల్ :9677317779)**

MOTILAL OSWAL HOME LOANS

మోతిలాల్ ఓస్వాల్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిస్టర్డు ఆఫీసు: మోతిలాల్ ఓస్వాల్ టవర్, రహిమతుల్లా సయాని రోడ్, ప్యారెల్ ఎస్‌టి డిపో ఎదురుగా, ప్రభాదేవి, ముంబయి-400 025, టెలి: (022) 47189999. **వెబ్‌సైట్: www.motilaloswalhf.com,** **ఇ-మెయిల్:hfquery@motilaloswal.com**

డిమాండ్ నోటీసు

ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ("ది యాక్ట్") మరియు ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ("ది రూల్స్") యొక్క నియమాల క్రింద.

మోతిలాల్ ఓస్వాల్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎంఓహెచ్ఎఫ్ఎల్) యొక్క అధీకృత అధికారిగా క్రింది సంతకందారు, చట్టం క్రింద మరియు రూల్ 3తో చదువబడే చట్టం యొక్క సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు(లు) జారీచేసి, దిగువ రుణగ్రహీత(లు)ను సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజుల్లోగా సదరు నోటీసులో పేర్కొబడిన మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా కోరబడుచున్నది. రుణగ్రహీత(లు) డిమాండ్ నోటీసును స్వీకరించుటను నివారిస్తున్నారని క్రింది సంతకందారు భావిస్తున్నారు, అందుకుగాను రూల్స్ ప్రకారం నోటీసు అందించుటలో ఆవరణలో అతికించుట మరియు ప్రచురణ చేయుట జరుగుతుంది. డిమాండ్ నోటీసులోని విషయాలు ఇందు దిగువ ఇవ్వబడుచున్నది:

క్ర. సం	రుణ అగ్రిమెంట్ నం./ రుణగ్రహీత(ల)/ సహ-రుణగ్రహీత(ల) పేరు/సహ-అభ్యర్థి పేరు/ హామీదారు పేరు	డిమాండ్ నోటీసు తేది& బకాయి మొత్తాలు	స్థిరాస్తి వివరణ
1	ఎల్‌యక్స్ఎంఓవిజెవిఎవైడబ్ల్యు5222-230648544/ కోదండ రామాంజనేయులు గంజికుంట / సుభద్ర గంజికుంట/ శ్రీనివాస రావు గంజికుంట.	22 నవంబర్-2023/ రూ.37,14,101/- (రూపాయలు ముప్పై ఏడు లక్షల పద్నాలుగు వేల నూటా ఒకటి మాత్రమే)	ఫ్లాట్ నం.301, రెండవ అంతస్తు, "జిఆర్ఆర్ ఎంక్లేవ్" అపార్టుమెంట్, డోర్ నం.254, గ్రామం- గుండిమేడ, తాడెపల్లి మండలం, జిల్లా-గుంటూరు, ఆం.ప్ర.-522303.

రుణగ్రహీతలు డిమాండ్ నోటీసుతో పాటించవలసిందిగా మరియు మొత్తాల రియలైజేషన్ తేది వరకు వర్తించు వడ్డీ, అదనపు వడ్డీ, బౌన్స్ ఛార్జీలు, ఖర్చులు& వ్యయాలతోపాటు ఈ ప్రచురణ తేది నుండి 60 రోజుల్లోగా ఇందు పై పేర్కొన్న మరియు దానిలో పేర్కొన్న డిమాండ్ చేసిన మొత్తాలను చెల్లించవలసిందిగా సలహా ఇవ్వబడుచున్నది. రుణగ్రహీతలు ఎంఓహెచ్ఎఫ్ఎల్ సెక్యూర్డ్ క్రెడిటర్ అని గమనించి మరియు రుణగ్రహీతచేత సెక్యూర్డ్ అసెట్స్‌ను తాకట్టుపెట్టుట ద్వారా స్థిరాస్తి/ఆస్తుల పై రుణగ్రహీత(లు) చేత సెక్యూర్డ్ డెట్ రుణ సదుపాయం పొందియున్నారు.
నిర్ణీత సమయంలోగా పూర్తిగా వారి బకాయిలను చెల్లించుటలో రుణగ్రహీతలు విఫలం చెందినందున, ఎంఓహెచ్ఎఫ్ఎల్ సెక్యూర్డ్ అసెట్స్‌ను స్వాధీనంచేసుకొనుటకు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అన్ని హక్కులను వినియోగించుకొనుటతోపాటు చట్టం క్రింద అందుబాటులోగల ఏవేని ఇతర అంశాలను పరిగణలోకి తీసుకొని లేదా అమ్మకం ద్వారా దానిని బదిలీచేయుటకు అనుమతించబదరు మరియు దాని క్రింద రూల్స్ మరియు చెల్లింపులు రియలైజ్ చేయుటకు హక్కును వినియోగించుటకు ముందు సెక్యూర్డ్ అసెట్స్‌ను అటాచ్ మరియు/లేదా సీలు కు ఎంఓహెచ్ఎఫ్ఎల్ సాధికారత కూడా కలిగియుంది. సెక్యూర్డ్ అసెట్స్ అమ్మకంకు తగినట్లుగా, ఎంఓహెచ్ఎఫ్ఎల్ కు చెల్లించు బకాయిలకు తాకట్టుపెట్టిన ఆస్తులచే రాబట్టిన మొత్తాలకు సరిపోని విషయంలో, మిగతా మొత్తాలను రికవరీచేయుటకు విడిగా చట్టబద్ధ ప్రక్రియలు ప్రారంభించుటకు ఎంఓహెచ్ఎఫ్ఎల్ అధికారాలు కలిగియుంటారు. ఈ అంశం అదనంగా మరియు ఏదేని ఇతర చట్టం క్రింద ఎంఓహెచ్ఎఫ్ఎల్‌కు అందుబాటులో అన్ని ఇతర అంశాలు స్వతంత్రంగా ఉంది.
సెక్యూర్డ్ అసెట్స్‌ను విడిపించుకొనుటకు, అందుబాటులోగల సమయంకు సంబంధించి, చట్టం యొక్క సెక్షన్ 13(8)కు మరియు చట్టం యొక్క సెక్షన్ 13(13)కు తదుపరిగా, రుణగ్రహీతలు శ్రద్ధవహించవలసిందిగా రుణగ్రహీతలను కోరబడుచున్నది, ఏదైతే, రుణగ్రహీతలు ఎంఓహెచ్ఎఫ్ఎల్ నుండి ముందస్తు వ్రాతపూర్వక అనుమతి తీసుకోకుండా, సెక్యూర్డ్ అసెట్స్ దేనినైనా అమ్మకం, లీజు లేదా ఇతర విధానాలు (వ్యాపారం యొక్క ఆర్డినరీ కోర్స్‌లో ఇతరత్రా) ద్వారా సెక్యూర్డ్ అసెట్స్‌తో లావాదేవీలు జరుపుట లేదా కూల్చుట లేదా బదిలీచేయుట నుండి రుణగ్రహీతలు నిషేధింపబడినారు, ఒకవేళ పై వాటిని పాటించకుంటే సదరు చట్టం యొక్క సెక్షన్ 29 క్రింద శిక్షకు గురౌతారు. డిమాండ్ నోటీసు యొక్క కాపి క్రింది సంతకందారు వద్ద అందుబాటులో ఉంటుంది మరియు అవసరమనుకొంటే రుణగ్రహీత, దానిని క్రింది సంతకందారు నుండి ఏదేని పనిదినమున పనివేళల్లో సేకరించవచ్చును.

ప్రదేశం: ఆంధ్రప్రదేశ్
తేది: 01.12.2023 **సం/- అధీకృత అధికారి,**
అనువాదంలో ఏవేని లోపాలు ఉంటే, ఇంగ్లీష్ వర్షన్ కు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. **(మోతిలాల్ ఓస్వాల్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్)**

ICICI Home Finance **కార్పోరేట్ కార్యాలయం:** ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ ఐసిఐసిఐ హెచ్ఎఫ్‌సి టవర్, అందేరి -కుర్లా రోడ్, అందేరి (ఈస్ట్), ముంబాయి-400059, ఇండియా
శాఖ కార్యాలయం: 2వ అంతస్తు, 40-1-129/1, ఆర్‌సిసి భవనం, మహాత్మాగాంధీ రోడ్డు, చంద్రమౌళీపురం, విజయవాడ-520010
శాఖా కార్యాలయం: సుప్రియ టవర్స్, అప్పర్ గ్రౌండ్ ఫ్లోర్, డో.నం.5-37-155, 4/15 బ్రాడీపేట, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522002
శాఖా కార్యాలయం : 54-20-1బి, యూనిట్ నం.4, మూడవ అంతస్తు, సుప్రియ ప్రకాష్ స్క్వేర్, గురునాక కాలనీ, రెవెన్యూ వార్డు నం.2, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520007

[రూల్ 8(6)కు నిబంధన చూచుట]
స్థిరాస్తుల విక్రయం కొరకు నోటీసు

సెక్యురిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)కు నిబంధనతో చదువుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యురిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం విక్రయం నోటీసు.
సెక్యూర్డ్ క్రెడిటార్‌కు దిగువ వివరించిన తనాఖాపెట్టిన/చార్జ్‌చేసిన స్థిరాస్తిని, ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి ద్వారా భౌతికంగా స్వాధీనం చేసుకొని "ఏది ఎక్కడ ఉందో", "ఆ పద్ధతిన" మరియు "ఏదిఏమైనా ఆవిధంగా" విక్రయించబడునని సాధారణ ప్రజలకు మరియు ప్రత్యేకంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు ఇక్కడ నోటీసు ఇవ్వడమైనది, సంక్షిప్త వివరాల ప్రకారం దిగువ ఇవ్వబడినాయి;

క్ర. సం	రుణగ్రహీత(లు)/సహ రుణగ్రహీతలు/హామీదారులు/ చట్టబద్ధ వారసులు. లోను ఖాతా నంబరు	ఏవైనా తెలిసిన రుణభారాలతో సెక్యూర్డ్ అస్సెట్(ల) వివరాలు	మొత్తం బకాయిలు	రిజర్వ్ ధర / బయానా మొత్తం	ఆస్తి తనిఖీ తేది మరియు సమయం	వేలం తేది మరియు సమయం
(A)	(B)	(C)	(D)	(E)	(F)	(G)
1.	వెంకటేశ్వరరావు సగ్గుర్తి (రుణగ్రహీత), పద్మ సగ్గుర్తి (సహ రుణగ్రహీత) లోను ఖాతా నం.: LHVJW00001289238	విజయ సాయి టవర్స్ లోని ఒకటవ అంతస్తు, ఫ్లాట్ నం.ఎఫ్ఎఫ్-2, పెనమలూరు గ్రామం యొక్క ఆర్.ఎస్.నం.227/3, ఎల్.పి.నం.9/ 2006, మండలం కృష్ణాజిల్లా, పిన్‌కోడ్-521139.	Rs. 38,38,459/- నవంబర్ 20, 2023	Rs. 15,16,320/- / Rs. 1,51,640/-	డిసెంబర్ 11, 2023 11:00 AM-03:00 PM	డిసెంబర్ 19, 2023 02:00 PM-03:00 PM
2.	పల్లపోతు గౌరీశంకర్ (రుణగ్రహీత) పల్లపోతు సువర్చల (సహ రుణగ్రహీత) పల్లపోతు శ్రీ రామ సాయి (సహ రుణగ్రహీత) లోన్ ఎకౌంట్ నం.: LHGTR00001420826	డో.నం.361-1 బడేపురం రోడ్డు, తాడికొండ గ్రామం, తాడికొండ మండలం, గుంటూరు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522236.	Rs. 55,11,092/- నవంబర్ 20, 2023	Rs. 35,82,306/- / Rs. 3,58,240/-	డిసెంబర్ 11, 2023 11:00 AM-03:00 PM	డిసెంబర్ 19, 2023 02:00 PM-03:00 PM
3.	ఉల్లంగుల వెంకట నాగేశ్వరరావు (రుణగ్రహీత) ఉల్లంగుల వెంకాయమ్మ (సహ రుణగ్రహీత) లోన్ ఎకౌంట్ నం.: LHGTR00001372178 మరియు LHGTR00001367404	డో.నం.30-148/1 చిలకలూరిపేట గుండయ్య గారి తోట, గుంటూరు ఎన్ఎ గుంటూరు-522601	Rs. 30,45,238/- నవంబర్ 17, 2023	Rs. 19,51,189/- / Rs. 1,95,120/-	డిసెంబర్ 11, 2023 11:00 AM-03:00 PM	డిసెంబర్ 19, 2023 02:00 PM-03:00 PM
4.	సుబ్బారావు తుమాటి (రుణగ్రహీత) రజిని కుమారి తూమాటి (సహ రుణగ్రహీత) లోన్ ఎకౌంట్ నం.: LHVJW00001298197	ఫ్లాట్ నం.57 క్వీన్స్ పార్క్, ఆర్.ఎస్.నం.146/4, 146/5, 146/ 7, ఎల్.పి.నం.146/2015/విజిడిఎ, చందర్లపాడు మండలం కోనాయపాలెం గ్రామ పంచాయతీ, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్-521183.	Rs. 10,38,034/- నవంబర్ 17, 2023	Rs. 3,86,662/- / Rs. 38,670/-	డిసెంబర్ 11, 2023 11:00 AM-03:00 PM	డిసెంబర్ 19, 2023 02:00 PM-03:00 PM

మా వేలం ఏజెన్సీ **గ్లోబ్‌టెక్** వెబ్‌సైట్ (**URL Link-https://BestAuctionDeal.com**) మీద ఆన్‌లైన్ వేలం నిర్వహించబడును. **18 డిసెంబర్, 2023న సా.5.00 గం.**లలోపు వరకు తదుపరి వడ్డీతో మొత్తం బకాయిలు చెల్లించుటకు తనాఖాదారులు/నోటీసు ఇవ్వడమైనది లేకపోతే ఈ సెక్యూర్డ్ అస్సెట్స్ పైన షెడ్యూల్ ప్రకారం విక్రయించబడును.
కాగోరు బిడ్డర్(లు) బయానా (ఇఎండి) ఆర్‌టిజిఎస్/డిమాండ్ డ్రాఫ్ట్ (డిడి) (కాలమ్ ఇ చూచుట) **ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, 2వ అంతస్తు, 40-1-129/1, ఆర్‌సిసి భవనం, మహాత్మాగాంధీ రోడ్డు, చంద్రమౌళీపురం, విజయవాడ-520010** లేదా **18 డిసెంబర్, 2023న సా.04:00 గం.**లలోపు దాఖలు చేయాలి. దయచేసి గమనించండి, కాగోరు బిడ్డర్(లు) ఒకవేళ పైన పేర్కొన్న సమయం ప్రకారం వారి ఆఫర్ దాఖలు చేయనట్లయితే అప్పుడు టెండర్ డాక్యుమెంట్‌ల యొక్క సంతకంచేసిన కాపీ **ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, 2వ అంతస్తు, 40-1-129/1, ఆర్‌సిసి భవనం, మహాత్మాగాంధీ రోడ్డు, చంద్రమౌళీపురం, విజయవాడ-520010** లేదా **18 డిసెంబర్, 2023న సా.05:00 గం.**లలోపు దాఖలు చేయాలి. బయానా డిమాండ్ డ్రాఫ్ట్ (డిడి) **"ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్-ఆక్షన్"** పేరిట ఏదైనా జాతీయ/షెడ్యూల్డ్ బ్యాంక్ నుండి **గుంటూరు, కృష్ణ** వద్ద చెల్లించాలి.
తనిఖీకి సంబంధించిన ఏదైనా తదుపరి వివరణలకు, వేలం నియమాలు మరియు షరతులు లేదా టెండర్ల దాఖలు, **022-69974300 మీద ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌ను లేదా మా సేల్స్ అండ్ మార్కెటింగ్ పార్ట్నర్ నెక్సెన్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌**ను దయచేసి సంప్రదించండి.
అధీకృత అధికారి ఎలాంటి కారణం చూపకుండా అన్ని బిడ్‌లు లేదా ఏదైనా తిరస్కారం చేసే హక్కు కలదు. విక్రయం వివరాణత్మక నియమాలు మరియు షరతులు, **https://www.icicihfc.com/** దయచేసి చూడండి..

తేది: 01 డిసెంబర్, 2023 **అధీకృత అధికారి**
ప్రదేశం: గుంటూరు, కృష్ణ **ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్**